19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 09 మే 2025 పేజీలు : 8

## ఆరు నెలల పాటు కాల్పులు విరమిస్తున్నాం

◆మావోయిస్టు పార్టీ సంచలన నిర్ణయం

**చురకలు ప్రతినిధి,హైదరాబాద్, మే, 08 :** తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు కూంబింగ్ ముమ్మరం చేసిన వేళ మావోయిస్టు పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆరు నెలల పాటు కాల్పులు విరమిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు గురువారం సాయంత్రం మావోయిస్టు పార్టీ అగ్రనేత జగన్ పేరిట లేఖ విడుదలైంది. “తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాలు, మెజార్టీ రాజకీయ పార్టీలు మావోయిస్ట్ పార్టీకి, ప్రభుత్వానికి నడుమ శాంతి చర్చలు జరగాలనే డిమాండ్‌ను ప్రముఖంగా చేస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టికొని “మా నుండి 6 నెలల వరకు కాల్పుల విరమణను పాటిస్తున్నామని ప్రకటించుచున్నాము.” అని లేఖలో పేర్కొన్నారు.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

జగన్
అధికార ప్రతినిధి

# మామిడి పండ్లు సేఫేనా..?

◆ యధేచ్ఛగా కార్బైడ్ విక్రయాలు
◆ పట్టించుకోని పోలీస్, ఫుడ్ సేఫ్టీ అధికారులు
◆ చల్ గల్ మార్కెట్ లో ఏటా వంద కోట్లకు పైగా బిజినెస్





దేశ, విదేశాల్లో జగిత్యాల మ్యాంగో బ్రాండ్ కు ఉన్న ఇమేజ్ దెబ్బతింటోంది. కమీషన్ ఏజెంట్లు మామిడి పండ్లను మాగబెట్టేందుకు కార్బైడ్ను వాడుతుండడంతో ఈ పరిస్థితి వస్తోంది. జగిత్యాల చల్ గల్ మ్యాంగో మార్కెట్ లో ఏటా వంద కోట్ల వ్యాపారం నడుస్తోంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన మామిడి పండ్లను కమీషన్ ఏజెంట్లు ఇతర రాష్ట్రాలు, విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. మామిడిపండ్లు మాగబెట్టేందుకు నిషేధిత జాబితాలో ఉన్న కాల్షియం కార్బైడ్ ను వాడుతున్నారు. ఇది ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుండడంతో ఒకవైపు ప్రజలు ఆందోళన చెందు తుం డగా, మరోవైపు ఎగుమతులపై ప్రభావం చూపుతోంది.

-చురకలు ప్రతినిధి, జగిత్యాల 2లో



### కొనుగోలు చేసిన ధాన్యం తరలింపులో

## ఇబ్బందులు లేకుండా చూడాలి

◆జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

◆ధాన్యం కొనుగోలు, రవాణా అంశాల పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 08 :** కొనుగోలు కేంద్రాలలో కోనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 244 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 1 లక్షా 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. గంభీర్ రావు పేట్, రుద్రంగి, వీర్నపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోలు ఇబ్బందులు వస్తున్నాయని, అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర రవాణా వాహనాలు, హమాలీల సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు.రవాణా వాహనాలు సరఫరా చేయని పక్షంలో సంబంధిత కాంట్రాక్ట్ పై చర్యలు 2లో

### ఇంజనీరింగ్ విద్యార్థుల

## నైపుణ్య శిక్షణకు వినూత్న కార్యక్రమం

◆ఐటి శాఖమంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :** యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించే మరో వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ‘ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం’ కింద ఐదు నెలల శిక్షణనిచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు ముందు కొచ్చిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అయాన్ (టిసిఎస్ఐఓఎన్) యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో మంత్రి సమక్షంలో దీనికి సంబంధించి హైదరాబాద్ జెఎన్ టియు - టీసీఎస్ ఐయాన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పి యువతను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభిం చామని శ్రీధర్ బాబు తెలిపారు. ‘సాంకేతిక నైపుణ్యాలు లేకుండా డిగ్రీలతో ఉద్యోగాలు రావడం కష్టం. దీనిని అర్థం చేసుకున్నందునే శిక్షణ పైన దృష్టి సారించాం. చదువు పూర్తి చేసే సమయానికి ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అంశంలో నైపుణ్యం పెంచగలిగితే ఉద్యోగాలు ఇవ్వడం కోసం కంపెనీలు వాటికవే పరుగెతు కుంటూ వస్తాయి. టీసీఎస్ ఐయాన్ సంస్థ మొదటి దశలో ప్రతి ఐదు నెలల(20 వారాల)కు వంద మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్రెయినింగ్ ఇచ్చి 2లో

## కొనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చూడాలి



**మొదటి పేజీ తరువాయి...**తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం కేటాయించిన ధాన్యం దిగుబడి చేసుకొని రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ప్రతి మండలంలో అధికారులు చొరవ తీసుకుని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు జరిగేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ త్వరగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అవసరమైతే ఎస్మా చట్టం డిఫాల్ట్ రైస్ మిల్లుల, రవాణా కాంట్రాక్టర్ మీద ప్రయోగించాలని, ఎక్కడైనా ఇతర ప్రాంత హామాలీలు అనే సాకుతో పనికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు సరఫరా చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డీ.టి.ఓ. వి.లక్ష్మణ్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్య శిక్షణకు వినూత్న కార్యక్రమం

**మొదటి పేజీ తరువాయి...**ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది.ఆ సంస్థతో ఎంప్యానెల్ అయిన మూడు వేలకు పైగా కంపెనీలు వీరిలో ప్రతిభావంతులను ఎంపిక చేసుకుని ఉద్యోగాలు కల్పిస్తాయి. పైలట్ కార్యక్రమం కింద మొదట మంథనిలోని జెఎన్ టియూ కళాశాల విద్యార్థులకు ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద నైపుణ్య శిక్షణకు ఎంపిక చేస్తాం. గత ఏడాది దేశంలో యువత ఉపాధి కల్పన 44.3% in 2023 to 42.6% కు పడిపోయింది'. తెలంగాణాలో ఈ పరిస్థితి లేకుండా చూసేందుకే నైపుణ్య శిక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత యువతను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమాలు రూపొందిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీసీఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి, స్కిల్ ఎడ్యుకేషన్ బిజినెస్ హెడ్ స్మృతి ముల్యే, జెఎన్ టియు వైస్ ఛాన్సలర్ ప్రొ. టి కిషన్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు దేహ దారుధ్యానికి దోహదపడతాయి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :** క్రీడా పోటీలు దేహ దారుధ్యానికి దోహదపడతాయి అని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. గురువారం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రారంభించారు.పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి టెన్నిస్ బల్ క్రికెట్ అండర్ 14,19,20 సీనియర్ టోర్నమెంట్ ను స్థానిక నాయకులతో మరియు క్రీడాకారులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులతో కలిసి మైదానంలో విజయ రమణారావు క్రికెట్ ఆడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో క్రీడలతో గడపాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్చి ఇబ్బంది కలిగే విధంగా చేస్తే చట్టపరమైన చర్యలు

- **రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి**
- **జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**
- **అధిక శబ్దం కలిగించే 130 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 8 :** సైలెన్సర్లు మార్చి ఇబ్బంది కలిగే విధంగా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శబ్ద కాలుష్యాన్ని నిరోధించేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వినియోగిస్తున్న ద్విచక్ర వాహనాల పై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ద్విచక వాహనదారులు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్న 130 వాహనాల సైలెన్సర్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ తో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని,శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. మాడిఫైడ్ సైలెన్సర్లను వాడితే ఆ వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేస్తామని, డ్రైవింగ్ లైసెన్సును కూడా రద్దు చేయవచ్చని, ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్‌ను కొనసాగిస్తూనే ఉంటుందని, ఇలాంటి చర్యలు వలన శబ్ద కాలుష్యంతో పాటు రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా తగ్గుతుందని తెలిపారు. జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు. ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహనాలను గమనిస్తే సమీప పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ ,టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ,ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడి పండ్లు సేఫేనా...?

**మొదటి పేజీ తరువాయి....**

**ఏటా వంద కోట్లకు పైగా బిజినెస్..**

జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ మామిడి మార్కెట్ లో ఏటా వంద కోట్లకు పైగా మామిడి బిజినెస్ జరుగుతోంది. జగిత్యాల జిల్లా వ్యాప్తం గా 35 వేల ఎకరాల్లో మామిడి సాగు చేస్తారు. దీంతోపాటు పక్కనే ఉన్న ఆదిలాబాద్, నిజామాబా ద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సాగయ్యే మామిడిని అమ్ముకునేందుకు జగిత్యాల మ్యాంగో మార్కెట్ కు తీసుకువస్తుంటారు. ఇక్కడి మామిడి రుచికరంగా ఉండడంతో ఇతర రాష్ట్రాలతో పాటు పక్క దేశాలకు ఎగుమతి అవుతోంది. కానీ, కొందరు దళారులు కాయలను పండించేందుకు నిషేధిత రసాయనాలు వాడుతున్నారు. దీంతో జగిత్యాల మామిడి అపఖ్యాతి మూటకట్టుకుంటోంది. కొన్ని ప్రాంతాల్లో దిగుమతి చేసుకున్న తరువాత క్వాలిటీ సరిగా లేదని తిప్పి పంపిస్తున్నారు. విదేశాల్లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు ఎయిర్ పోర్టుల్లో నిలిపి వేస్తున్నారు. ఇలాంటి ఘటనలతో జగిత్యాల మ్యాంగో బ్రాండ్ పై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామిడి పండ్లు మాగబెట్టేందుకు కాల్షియం కార్బైడ్ వాడుతున్నారు. జగిత్యాల నుంచి ఇతర రాష్ట్రాలకు మామిడి సరఫరా చేయాలంటే రెండు, మూడు రోజుల సమయం పడుతుంది. ఇతర రాష్ట్రాలకు చేరుకునేలోగా పండ్లు మాగేలా ప్లాన్ చేస్తున్నారు. కాల్షియం కార్బైడ్ పాకెట్లను డబ్బాల్లో వేసి ప్యాకింగ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్ రిప్ పౌడర్ కు ఆమోదం తెలిపింది. దీన్ని అగ్రోస్ సంస్థ ద్వారా అందుబాటులోకి తెచ్చారు. అలాగే రైల్వే బొగ్గుతో కూడా సహజంగా మాగబెట్టే అవకాశం ఉంది. కానీ, తొందరగా మాగబెట్టి సొమ్ము చేసుకోవాలని కమీషన్ ఏజెంట్లు కార్బైడ్ ను వాడుతున్నారు. వీనిని తాగించే క్యాన్సర్, వివిధ రకాల అల్సర్స్, వ్యాధుల బారీన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**పట్టించుకొని పోలీస్, ఫుడ్ సేఫ్టీ అధికారులు...**

మార్కెట్ లో మామిడి పండ్లను మాగబెట్టేందుకు ప్రభుత్వం నిషేధించిన కార్బైడ్ ను యధేచ్ఛగా జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన పోలీస్, ఫుడ్ సేఫ్టీ అధికారులు చోద్యం చూస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో యధేచ్ఛగా కార్బైడ్ ను విక్రయిస్తున్న పట్టించుకో వడం లేదనే విమర్శలున్నాయి. ఆరోగ్యా నికి హానికరమైన కార్బై డ్ పండ్లను మాగబెట్టడానికి వాడవద్దని అటు ప్రభుత్వం, ఇటు వైద్యులు సూచిస్తున్న ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. మామిడి పండ్లను మాగబెట్టడా నికి నిషేధిత కార్బైడ్‌ను విక్రయించ కుండా, అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం రాజీలేని పోరాటం

**-జర్నలిస్టుల పట్ల సర్కారు నిర్లక్ష్యం సహించరానిది**

**-బతుకులు ఆగమవుతున్నా పట్టించుకోరా?**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**చురకలు విలేఖరి సిద్దిపేట,మే 08:** రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారాయని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఒకవైపు, ప్రస్తుత ప్రభుత్వ ఉదాసీనత మరోవైపు జర్నలిస్టులను మరింత సంక్షోభంలోకి నెట్టేస్తోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సిద్దిపేటలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులు ఇకపై మౌనంగా ఉండబోరని, తమ హక్కుల కోసం బలమైన పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సూర్య దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సత్తు మహిపాల్ రెడ్డితో పాటు పలువురు జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్‌లో చేరగా, వారిని మామిడి సోమయ్య సాదరంగా ఆహ్వానించి సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "గ్రామీణ విలేకరుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని, పదేండ్లు అధికారంలో ఉన్న టీఆర్ ఎస్-బీ ఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకుండా యథావిధిగానే ఉన్నాయని ఆయన నిప్పులు చెరిగారు. పాలకుల నిర్లక్ష్యవైఖరిని ఇకపై సహించేది లేదని, జర్నలిస్టులంతా ఏకతాటిపైకి వచ్చి, రాబోయే రోజుల్లో సమస్యలపై ఉక్కు పిడికిలి బిగించి పోరాడటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌ఛార్జి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ బలమైన పునాది కలిగి ఉందని, సిద్దిపేట జిల్లాలోనూ సభ్యత్వ సంఖ్యను పెంచి మరింత శక్తివంతంగా తయారుకావాలని సూచించారు. ఈ నెలాఖరులోగా సభ్యత్వ నమోదు పూర్తి చేసి జిల్లా మహాసభకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు వరయోగుల మురళీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు, జిల్లా కార్యదర్శి మేకల ఎల్లయ్య, జర్నలిస్టులు కొమురయ్య, లింగం పాల్గొన్నారు.

# రోహింగ్య ముస్లింలను గుర్తించి స్వదేశాలకు పంపించాలి

### -ఇబ్రహింపట్నం తహశీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (08) :** రోహింగ్య ముస్లిలను గుర్తించి వెంటనే స్వదేశాలకు పంపించాలని ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం ఇబ్రహింపట్నం తహశీలాద్రప్రసాద్ కువినతిపత్రం సమర్పించారు. మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లిం వారిని గుర్తించి వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపించాలనన్నారు. అనతరం మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి మాట్లాడుతూ గత నెల ఏప్రిల్ లో పహల్గం లో భారతీయులపై జరిగిన మారణకాండ పై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లింలను దేశం నుండి వారి స్వదేశాలకు వెళ్లవలసినదిగా ఆదేశించింది. అటువంటి వారెవరైనా మన మండలంలో నివసించి వునట్లయితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందునా,వెంటనే స్పందించి అటువంటి వారిని స్వదేశాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పంతంగి వెంకటేష్, జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు తిరుమల చారి,మండల నాయకులు సురేష్, మహేందర్, గంగారెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ తలసేమియా

# దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన వంశీ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 08 :** ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా... తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 15 - 20 రోజులకు రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. వాళ్ళకి ఆ వ్యాధి తగ్గే వరకు వాళ్ళు రక్తం ఎక్కించుకోవలసి ఉంటుంది. కావున 18 సంవత్సరల వయస్సు దాటిన ప్రతి ఒక్క యువకుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తలసేమియా చిన్నారులకు చేయుతని అందించండి.అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన వంశీ.కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అంబారిపేట గ్రామానికి చెందిన రాములు అను వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా కోరుట్ల పట్టణానికి చెందిన కోరుట్ల కిడ్స్ స్టూడియో నిర్వాహకుడు కటుకం గగన్ వంశీ ని సంప్రదించగా వంశీ వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.వంశీ సమయంతో సంబంధం లేకుండా ఎక్కడైనా ఎవరికైనా ఎమర్జెన్సీ అని సమాచారం తెలపగానే వెంటనే స్పందించి 7 సార్లు రక్తం, 4 సార్లు ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన వంశీ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.


# నయనానందకరం...నారసింహుని చందనోత్సవం

### -భక్తులకు అపురూప నిజరూప దర్శనం



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

కోరిన కోర్కెలు తీర్చే ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నవరాత్రి ఉత్సవాల అంతర్భాగ చందనోత్సవ వేడుకలు గురు వారం ఘనంగా నిర్వహించారు. ఏడాదికి ఒకసారి మాత్రమే వీలు కలిగే స్వామి నిజరూప దర్శనం ఈ ఏడు భక్తుల సమక్షంలో సాంప్రదాయ రీతిలో జరిగింది.దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవనార సింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు నిలయం గా, తెలుగు నేలపై పేరెన్నికగన్న గోదావరీ తీరస్థ, ప్రముఖ ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శ్రీనృసింహుని చందనోత్సవ వేడుకలు గురు వారం వైభోపేతంగా జరిగాయి. క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీనరసింహ నవరాత్రి ఉత్సవాలలో అంతర్భాగంగా, దేవస్థానం లోని ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ స్వాముల దేవాలయాలలో సాంప్రదాయ, వేదోక్త ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. వేద మంత్రాలతో మంగళ వాద్యాలతో అర్చకులు, పవిత్ర జలాలను తెచ్చి స్వామి వారలను అభిషేకించారు. దేవస్థానం ఎసి, ఇఓ సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పర్యవేక్షణలో, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల మండలి మార్గ దర్శకత్వంలో,సిబ్బంది సహకారంతో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ ఆచార్యత్వంలో,వివిధ ప్రధానాల యాల అర్చకులు, వేదవిదులైన పండితులచే విధివిధాన వేదోక్త సాంప్రదాయ పూజాదికాలు నిర్వహించారు.పంచోపనిషత్ యుక్త అభిషేకాదులు, రామాయణ, భారత, భాగవతాది పురాణ పారాయణాలు, శ్రీసూక్త, లక్ష్మీసూక్త సంపుటీకరణలు, లక్ష్మీ నరసింహ సహస్ర నామార్చనలు, కల్పోక్త న్యాస పూర్వక ప్రత్యేక పూజలొనరించారు. వేద విదులు రమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు శ్రీ నేరేళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్యులు, చిలుక ముక్కు రమణాచార్యులు,నంబి నరసింహ మూర్తి, బొజ్జ సంతోష్ శర్మ, బొజ్జ సంపత్ శర్మ , బొజ్జ రాజగోపాల్ శర్మ, నేరెళ్ళ వంశీ కృష్ణ, చక్రపాణి కిరణ్, నేరెళ్ల విజయ్, నంబి అరుణ్, తాడూరిబాల కిష్టయ్య శర్మ,బలరాం శర్మ కాసర్ల వెంకటరమణశర్మ తదితరులు ఉపనిషత్యుక్త దశ శాంతులతో ఘనంగా చందనోత్సవాన్ని నిర్వహిం చారు. హిరణ్య కశిపుని సంహరించి, ఆగ్రహావేశాలతో ఉన్న ఉగ్రనారసిహుని శాంతింప జేస్తూ, చల్ల పరిచేందుకు కేసరి వర్ణ చందన లేపన తాపనం చేయడం అనవాయితీగా, అనాదిగా క్షేత్రంలో ఆచరిస్తున్న సదాచార నేపథ్యంలో ఉదయం “గంధద్వారాం దురా దర్శాం “అంటూ వేదమంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన స్థానిక దైవాల చందనోత్సవ వేడుకల సందర్భంగా ఉగ్ర, యోగానంద నారసింహుల నిజరూపాల దర్శనాలు జరిగాయి. భక్తులకు కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం కల్పిస్తూ, సంప్రదాయ రీతిలో కార్యక్రమాలు నిర్వహించారు.ఆన్ లైన్ ద్వారా డబ్బులు చెల్లించిన భక్తుల గోత్ర నామాలతో సంకల్పం చేసి పూజాదులు నిర్వహించారు.



## కాయితి శంకర్‌కు ఘనంగా సన్మాణం




**చురకలు ప్రతినిధి,ఆర్మూర్,మే 08 :** డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ కాయితి శంకర్ కు ఆర్మూర్ ప్రెస్ క్లబ్ లో గురువారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాణం చేశారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ కాయితి శంకర్ మాట్లాడుతూ సమాజంలో నిస్వార్థ సేవ చేసినప్పుడే మనకు గుర్తింపు లభిస్తుందన్నారు తాను గత పది సంవత్సరాలుగా అంకిత భావంతో పేద ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటాలు చేసినందుకు అలాగే రాజ్యాంగ హక్కుల కోసం కుల విలక్షలకు వ్యతిరేకంగా పోరాడి నందుకు సామాజిక సేవకుడిగా గుర్తిం అమెరికా టొలాసా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేయడం జరిగిందన్నారు తనను సన్మానించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దొనకంటి లింగన్న,జిల్లా ఉపాధ్యక్షుడు గైని సంజీవ్,కొంతం మురళి, పింజ సుదర్శన్,పూర్ణ చందర్ , ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ బర్త్ డే వేడుకలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, మే, 08 :** తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, భూక్యా రజనీష్ ఆర్ దేవేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం కల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా వాసి కావడం మన అదృష్టమని, ఆయన భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామని, అదేవిదంగా ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, కార్యదర్శి ఎస్ శ్రీధర్ రావు, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు కొత్తకొండ శంకర్, సృజన్ కుమార్, శ్రీరాముల కిషన్, పెంచల లక్ష్మణ్ రావు ,బద్దం నర్సింహారెడ్డి, కొత్త ప్రకాశ్, కూర శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, టి. రఘువీర్, మంచికట్ల రాజేశం, కొత్త నరసింహారెడ్డి, వి . కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సుజాత సూరేపల్లిని వెంటనే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి



**చురకలు విలేఖరి,కరీంనగర్, మే,08 :** ఆపరేషన్ సింధూర్ పై దేశాన్ని కించపరిచే విధంగా, సైనికుల సాహసాని ఎగతాళి చేసే విధంగా పోస్ట్ చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు సురేపల్లి సుజాత గారిపై వెంటనే సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం. సుజాత గారు విద్య వ్యవస్థలో ఉంటూ ద్వేషాన్ని నూరిపోస్తూ, విద్యార్థుల జీవితాలను చిన్న భిన్నం చేస్తున్న విద్యా కమిషన్ సలహాదారు పదవి నుండి తొలగించి ఆమెను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నా%శీ.

# భారత వీర మహిళా “సోఫియా ఖురేషి”

**-“ఆపరేషన్ సింధూర్”లో చరిత్ర సృష్టించిన “కల్నల్” కల్నల్ సోఫియా ను ప్రశంషించిన జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి**



**జగిత్యాల ప్రతినిధి, మేం 8 :** ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్తావరాలపై మెరుపుదాడులు చేపట్టిన కల్నల్ సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్ లు భారతదేశం గర్వించదగ్గ వీర మహిళలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ప్రశంషించారు.పహాల్గం వద్ద పర్యాటాకులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో 26మంది ప్రాణాలు కోల్పోగా ఈ దాడికి ప్రతికారంగా భారతసైన్యం ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్ లోని 9 ఉగ్ర స్తావరాలపై మెరుపు దాడులు చేయడాన్ని ప్రతి భారతీయుడు అభినందనలు తెలుపుతున్నారని కిషన్ రెడ్డి గురువారం జగిత్యాలలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆపరేషన్ సింధూర్ లోఆర్మీ అధికారిణి కల్నల్ సోఫియా ఖురేషి చరిత్ర సృష్టించారని కొనియాడారు.కేవలం 25 నిమిషాల్లో ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి భారత సైన్యం ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశాయని ఇందులో కీలక పాత్ర పోషించిన కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ల సాహసాన్ని భారతదేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని కిషన్ రెడ్డి అన్నారు.దేశ భద్రతే కర్తవ్యమని భావించి సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్ లు దేశ భక్తిని చాటారని,వీరు దేశానికి శక్తివంతమైన మహిళలని కొనియాడారు.దేశం యుద్ధం ముంగిట ఉంది... ఇలాంటి తరుణంలో భారత పౌరులందరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎవరి స్వస్థలాలకు వారే సైనికుడిలా ఉందామని కిషన్ రెడ్డి కోరారు.

### ఆపరేషన్ “సింధూర్”ను ఎగతాళి చేసిన

# ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకోవాలి

**-ప్రో. సుజాతపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి**

**-జగిత్యాల పోలీసులకు భారత్ సురక్ష సమితి నాయకుల పిర్యాదు**




**జగిత్యాల ప్రతినిధి మే 08 :** ఆపరేషన్ సిందూర్ పై అవమానించేలా పేస్ బుక్ లో పోస్ట్ చేసిన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్. సూరేపల్లి సుజాత పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత్ సురక్ష సమితి నాయకులు జగిత్యాల టౌన్ సిఐ వేణు గోపాల్‌కు పిర్యాదు చేశారు.గురువారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నాయకులు శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత పై దేశ ద్రోహి కేసు నమోదు చేయాలని జగిత్యాల పట్టణ సి ఐ వేణు గోపాల్ ను కోరారు. ఈ సందర్భంగా బి ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో శాతవాహన యూనివర్సిటీ ప్రొ. సూరేపల్లి సుజాత ఆమె పేస్ బుక్ లో పెట్టిన ఓ పోస్టు ఇండియన్ ఆర్మీ,దేశ ప్రజల మనో భావాలను కించపరిచే విధంగా ఉందనీ, ఆమె తన సామాజిక మాధ్యమంలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా “సిందూరం అంటే రక్త సిందూరం లాంటిదా? నేవేదో భక్తి, పూజ,శుభానికి సంకేతం అనుకునేదాన్ని ... యుద్ధాలు శవాలను, శకలాలను మిగులుస్తాయి కానీ శాంతిని కాదు” అంటూ ఆమె ఫేస్బుక్లో బుధవారం పోస్టు చేయాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఆ పోస్టుపై దేశ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. మరో వైపు ఆపరేషన్ సిందూర్ను ఎగతాళి చేసిన ప్రొ. సుజాత ముమ్మాటికి దేశ ద్రోహిఅని చెబుతూ ఆపరేషన్ సిందూర్‌ను తప్పుబట్టేవిధంగా ఆమె వ్యవహరించిన తీరు దుర్మార్గమని ఆమె రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలిగా ఉండి సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమె పై దేశ ద్రోహి కేసు నమోదు చేసి వారి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని రాజు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏ సీ ఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, సింగం గంగాధర్,అక్కినపెల్లి కాశీ నాధం, చిట్ల గంగాధర్ , బోందుకురీ శ్రీనివాస్, కొత్తకొండబాలన్న,రామ చంద్రం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నృసింహుని చందనోత్సవం



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 8:** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారి ఆలయంలో గత 6 రోజులగా స్వామి వారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నృసింహునినవ రాత్రోత్సవాలలో భాగంగా నేడు గురువారం స్వామి వారి చందనోత్సవం వైభవంగా నిర్వహించారు.ఉదయం స్వామి వారికి పురుషసూక్త, శ్రీసూక్త, కల్పోక్త, న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో



మరియు మన్యసూక్తముత్మోరియు రుద్రాభిషేకము పూజలు,విశేష పూజలు, సప్త హారతులు,భజన కార్యరకమములు నిర్వహించారు శ్రీయోగ,ఉగ్ర నర్సింహ స్వామి వార్లకు చందనోత్సవం నిర్వహించి అలంకరించారు.అధిక సంఖ్యలో భక్తులు శ్రీ స్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు శ్రీస్వామి వార్ల తీర్థప్రసాద వితరణ అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ఆలయ అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తలు ఎదులపురం మహేందర్, వెంకటేష్, పోచయ్య, గుడ్ల రవీందర్, శ్రీకె.పవన్ కుమార్, ఎమ్.మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, ఎస్. గణేష్, ఎస్.తిరుపతి, వి. సౌజన్యనరేందర్, మార్కెట్ కమిటి అధ్యక్షులు చిలుముల లావణ్యలక్ష్మణ్, మాజీ దేవస్థాన అధ్యక్షులు ఎస్. దినేష్ , దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సిహెచ్ రమణయ్య, అర్చకులు నంబి నర్సింహమూర్తి, నేరేళ్ళ సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్, సముద్రాల వంశీ, చక్రపాణి కిరణ్, అభిషేక పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మే 8 :** గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట, శంకరరావుపేట గ్రామాలలోని 350 కి పైగా ఉన్న ఆవులు, ఏడ్లు, గేదెలు, దూడలకు గురువారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఇప్పటి వరకు మండలంలోని 20 గ్రామాలలో టీకాల కార్యక్రమం పూర్తి చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా రైతులకి వేసవిలో పశువులకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాల దిగుబడి పెరగడానికి పాటించాల్సిన మెలుకువలు రైతులకి డాక్టర్ నరేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యధికారి డాక్టర్ రవీందర్, లివస్టాక్ అసిస్టెంట్ రాజశ్రీ, స్టాఫ్ నర్సయ్య, రవీందర్, శ్రీకాంత్, నిశాంత్, రమేష్ పాల్గొన్నారు.

## నవ వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 8 :** వెల్గటూర్ మండల కేంద్రంలోని వివిఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన సబ్బు సంతోష్ సంపూర్ణల కుమార్తె వివాహ వేడుకల్లో గురువారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఆయన వెల్గటూర్ మండల నాయకులు గుండాటి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూన గోవర్ధన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మే 8 :** జగిత్యాల జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పైన మరియు అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్తల పైన, వలస వచ్చినట్టుగా వచ్చి కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థాయి పదవులు అనుభవిస్తున్న కూన గోవర్ధన్ వ్యాఖ్యలను తిప్పిరెడ్డి అంజిరెడ్డి జెట్టి లక్ష్మణ్ వ్యతిరేకిస్తున్నా మన్నారు. గురువారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉండి ఇప్పుడు చోటామోటా లీడర్లను వెంబటేసుకొని తానే కాంగ్రెస్ పార్టీకి అసలు సిసలైన కార్యకర్త అని చెప్పు కుంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి యువజన మండల అధ్యక్షుడు పుల్లూరు వెంకటేష్, సేవాదళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, కిసాన్ సెల్ పట్టణ అద్యక్షులు బొడ్ల ఆనంద్, కరిపెల్లి అజయ్ రెడ్డి, ఆనంద్, ఈశ్వర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించండి

**-గోదావరిఖని ఏసిపి మడత రమేష్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :** ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. ఎయిట్ ఇంక్ లైన్ కాలనీకి చెందిన స్పందన పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.క్రమశిక్షణతో బాగా చదివి మీ లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం ఏసిపి మడత రమేష్ అన్నారు. తను చాంబర్లో ఇటీవల ఎస్ఎస్సి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన స్పందన మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులను సన్మానించి మాట్లాడారు.ఈ సందర్భంగా క్రమ శిక్షణతో చదువుపై పట్టు పెంచుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తద్వారా మీరు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.భవిష్యత్ బాగుండాలంటే విద్యార్థిని విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని అప్పుడే చదువుపై శ్రద్ధ అలవాటు ఉందని అన్నారు. యోగ క్రీడల ద్వారా శరీరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. పిల్లలు ఎంచుకున్న మార్గాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్.తనయ 575, ఏ. భాను శ్రేయ 567, ఎం.అక్షర 562, కే.శ్రీజ 561, ఏ.ప్రభాస్ 559, ఈ. స్ఫూర్తి 554, ఏ.ప్రణవ్ 538, ఎన్. శ్రీ హర్షిని 536, సిహెచ్.ఆశ్రిత 528, యు.అనన్య, పి.వినయ్ 524, వి.ఆశ్రిత 511 శాలువాతో ఏసిపి రమేష్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్‌రావు,పాఠశాల కరస్పాండెంట్ పాశం ఓదెల యాదవ్, ప్రిన్సిపాల్ ఆర్.రవీందర్ రావు, ఉపాధ్యాయులు సుహాసిని, సునీత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**-తహసిల్దార్ తూము రవీందర్ పటేల్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :** గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి అని అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు. గురువారంపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో కంటేశ్వర కంటి ఆస్పత్రి వారు కంటి పరీక్షల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్గాం తాసిల్దార్ ,గ్రామ స్పెషల్ ఆఫీసర్ తూము రవీందర్ పాల్గొనడం జరిగింది .ఈ సందర్భంగా తూము రవీందర్ మాట్లాడుతూ మన గ్రామంలో మంచిర్యాల ప్రైవేట్ ఆస్పత్రి అయినటువంటి కంటేశ్వర కంటి దావకానవారు మనకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఎందుకంటే మనం కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే ఎన్నో డబ్బులు ఖర్చు కావడం జరుగుతుంది. అలాంటిది మన గ్రామంలోకి మన దగ్గరికి వచ్చి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అనేది ఎంతో గొప్ప విషయమని దానికి ఆ ఆసుపత్రి వారికి నా తరపున, మన గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరుగుతుందని అంతర్గం తాసిల్దార్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ తూము రవీందర్ తెలిపారు.

# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**-అనాధలకు అన్నదానం చేసిన ఆర్టీఏ సభ్యులు సురేష్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :** రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గురువారం పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ సభ్యులు మంథని సురేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అనాధలకు పండ్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా అన్నదానం చేశారు. అనంతరం మంథని సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ యూ ఐ లో చురుకుగా పని చేసిన పొన్నం ప్రభాకర్ సేవలను గుర్తించి కరీంనగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ టికెట్ కేటాయించగా గెలిచి తెలంగాణ ఉద్యమంలో విశేషంగా పోరాటం చేశారని అన్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పొన్నం ప్రభాకర్ పోరాడారని కొనియాడారు. రాష్ట్ర మంత్రిగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న గొప్ప వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వీణవంకలో మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**చురకలు విలేఖరి వీణవంక మే 08 :** వీణవంక మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గురువారం రోడ్డు రవాణా శాఖ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ నాయకుడు ప్రాంత అభివృద్ధికి పాటుపడే నాయకుడు మంత్రి ప్రభాకర్ గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండి సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతిరెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్, గ్రామ శాఖ అధ్యక్షుడు వోరం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మోటం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, మ్యడగోని శ్రీనివాస్ గౌడ్, ఎండి రజాక్, చొక్కా రావు, జైపాల్ రెడ్డి, దూలం సమ్మయ్య



గౌడ్,అడిగొప్పుల సంపత్,అందే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :** పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో గురువారం గ్రామ స్వరాజ్య సంస్థ ఆద్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఐకెపి ఎపిఎం సంపత్ ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎపిఎం సంపత్ మాట్లాడుతూ మహిళలు కుట్టు శిక్షణ పొంది ఉపాధి పొందడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ధనలక్ష్మి, సీసీ సతీష్, సీఏ కవిత, రమ్య, ట్రైనర్ లావణ్య, పంచాయితీ కార్యదర్శి తిరుపతి, కొమ్ము అభిలాష్, హెచ్‌ఎం షమీఖాన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి జయంతి ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :** వాసవి మాత జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలో గురువారం ఆర్యవైశ్య సంఘం, వాసవి మాత దేవాలయ కమిటీ, మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనం చేసుకున్నారు. పట్టణ సంఘం అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు నల్మాస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు, కొమరవెల్లి విజయకుమార్, వోల్లాల సత్యనారాయణ, రాచర్ల నాగరాజు, వోల్లాల నాగరాజు, రావికంటి చంద్రమౌళి, కొమురవెల్లి జయన్న, రావికంటి మనోహర్, ఎల్లంకి ప్రభాకర్, నరేంద్రుల శేఖర్, కిషన్, అశోక్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు అప్ గ్రేడ్ చేసేందుకు మంజూరు చేయించిన రూ.51 కోట్ల వ్యయంతో నిర్మించిన తలపెట్టిన ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి గురువారం రోజున ఆరోగ్య శాఖ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు భూమి పూజ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణమునకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడగగానే 51 కోట్లు మంజూరు చేశారు. పెద్దపల్లి ఆసుపత్రిలో ఈ 15 నెలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది అన్నారు దీంతో ఈ జిల్లా ఆస్పత్రికి వివిధ మండలాల నుంచి రోజు సుమారు రోజుకు 800 మంది ఆ పైన వచ్చి పరీక్షలు చేసుకుంటున్నారు అన్నారు.ప్రవేట్ హాస్పటల్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలని ఉద్దేశంతో నిరుపేదలకు అన్ని రకాల వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ 15 నెలల కాలంలో అన్ని రకాల పరీక్షలు చేసే పరికరాలను సమకూర్చడం జరిగింది అన్నారు. దీంతో నెలలో 200 ప్రసవాలు జరుగుతున్నాయని అన్నారు. గర్భవతులు పరీక్షల కోసం వస్తే గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో స్కానింగ్ సెంటర్ లేక ప్రైవేటులో సుమారు 3500 రూపాయలు పెట్టి పరీక్షలు చేసుకునేదని ప్రస్తుతం గర్భవతులకు స్కానింగ్ సెంటర్ కూడా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఆర్థోపెడిక్ ఆపరేషన్లు కూడా ఒక్క నెలలో 52 మందికి చేయడం జరిగింది అన్నారు.

# ప్రాచీన కళలకు ప్రాణం పోద్దాం

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 08 :** తెలంగాణ అనేక కళలకు పుట్టి నిల్లు. ప్రాచీన కళలు మన సంస్కృతి, సంప్రదాయాలు,జీవన శైలిని ప్రతిబింభిస్తాయి.టీవీలు,ఫోన్లు,ఇంటర్నెట్ వచ్చాక నాటి కలలకు ఆదరణ కరువైంది అని మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొన్నం అనిల్‌గౌడ్ అన్నారు. ప్రాచీణ కళలకు ప్రాణం పోసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన 15 మంది చిరుతల కళాకారులు ప్రపంచ రికార్డు ప్రదర్శనలో పాల్గొనేందుకు గురువారం వెళ్లారు.వారికి అవసరమైన కళాత్మక వస్త్రాలను పొన్నం అనిల్‌గౌడ్ తన సొంత ఖర్చులతో



అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 600 మంది కళాకారులు పాల్గొనే ప్రదర్శనలో మన్నెంపల్లి గ్రామ కీర్తిని ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు.కళలకు ఆదరణ లేకపోవడంతో కళాకారులు గుర్తింపు కోల్పోతున్నారన్నారు. ప్రాచీన కళలను కాపాడడంతోపాటు కళాకారులకు గుర్తింపు ఇవ్వడానికి తనవంతు సాయం అందిస్తానని వెల్లడించారు. ప్రపంచ రికార్డు ప్రదర్శనలతో గ్రామానికి చెందిన శ్రీ చెన్నకేశవ కళాకారుల సంఘం అధ్యక్షులు నాంపల్లి శంకరయ్య పంతులు రావుల మల్లేశం ఆధ్వర్యంలో కళాకారులు 15 మంది పాల్గొనడం గర్వకారణమని తెలిపారు.కార్యక్రమంలో కళాకారుల సంఘం సభ్యులు దుర్గం జంపయ్య, నాంపల్లి తిరుపతి, కామెరా కనకయ్య, రాజ్ కుమార్, పార్నంది మల్లేశ్, పార్నంది రాజయ్య, దుర్గం శ్రీనివాస్, తాళ్లపల్లి ఎల్లయ్య, తల్లపెల్లి భూమలింగం,బీనపల్లీ బాలయ్య, బీనపల్లి రాజయ్య, అసోద అంజయ్య, ఎడ్ల తిరుపతి రెడ్డి, పోతు గంటి సంపత్, కొలకాని మల్లేశం, సుదగొని శ్రావణ్, బూడిద కిషోర్, పార్నంది సంపత్,కామేర సంపత్, గుంటి రాములు,బీనపల్లి మొండయ్య, నాంపల్లి చంద్రమౌళి, సుదగొని వేణు, సానగొండ సది,దరిపల్లి వేణుమార్, సుదగొని సదయ్య, కామెరా నిరంజన్, గీకురు రమేశ్, కొలిపాక శ్రీనివాస్, నాంపల్లి రాజయ్య, కోహెడ సమ్మయ్య, గట్టుగారి లక్ష్మయ్య పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో "ఆపరేషన్ చబుత్రా"

**-కార్మికవాడల్లో పోలీసుల విస్తృత తనిఖీలు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :**

గోదావరిఖని పట్టణంలో ఆపరేషన్ చబుత్రా' కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి దాటాక పారిశ్రామిక ప్రాంతంలోని పలు కాలనీలలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరిని ప్రశ్నించారు. పట్టణ పోలీస్ స్టేషన్ కు చెందిన పలువురు పోలీసులు బైక్లపై పెట్రోలింగ్ నిర్వహించారు. రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్ల పై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని ఉన్న 60 మంది యువకులను, 29 బైక్ లు, 01, కారు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిపై ఇ - పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు మరల పట్టుబడినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గోదావరిఖని పట్టణ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ..రాత్రి 10గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగా కనబడితే వారిని అరెస్ట్ చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు.యువత ఏలాంటి చెడు మార్గాలకు వెళ్లకుండా తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఎస్ఐ రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్ లు, పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్లూరి చొరవతో తాత్కాలిక కార్మికులకు దినసరి వేతనం చెల్లింపు

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 8 :** ధర్మపురి 2020 నుండి 2023 బ్రహ్మోత్సవాలలో పనిచేసిన తాత్కాలిక కార్మికులకు ప్రభుత్వ విప్ చొరవ తో గురువారం వేతనాలు చెల్లించారు. 2020 నుండి 2023 వరకు బ్రహ్మోత్సవాల లో మున్సిపల్ పక్షాన 150 మంది తాత్కాలిక కార్మికులతో పనులు నిర్వహించారు.కానీ అప్పటి నుండి నేటి వరకు సంవత్సరాలు గడిచిన అప్పటి ప్రభుత్వం వద్ద నిధులు లేక డబ్బులు చెల్లించలేదు. ఎన్నిసార్లు మున్సిపల్‌కి వచ్చి కార్మికులు విన్నవించుకున్న ఇప్పించలేకపోయారు. ఆ కార్మికులు క్యాంపు కార్యాలయంలో



ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసి వివరించగా వారు స్పందించి విప్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి 4 లక్షల 92 వేల 800 రూపాయలను సాంక్షన్ చేపించగా 150 కార్మికులకు గురువారం అందజేశారు. అదేవిధంగా ధర్మపురి మున్సిపల్ నిధులతో 11వ వార్డు 13వ వార్డు 15వ వార్డులలో యూజీడి వర్క్స్ సీసీ డ్రైనేజీ వర్క్స్ తిరుపతి కాంట్రాక్టర్ పనులు చేయగా రెండున్నర సంవత్సరాల నుండి పెట్టిన డబ్బులు రాక పోవడంతో విప్ దృష్టికి తీసుకెళ్లగా తిరుపతికి ఇప్పిస్తానని మాట ఇచ్చిన ప్రకారం ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి 8లక్షల యాభై వేల మంజూరు చేయించారు. 150 మంది లేబర్లు కాంట్రాక్టర్ తిరుపతి విప్‌లక్ష్మణ్ కుమార్ మండలంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, వేముల నాగలక్ష్మి రాజేష్ సంగనబట్ల సంతోషి దినేష్, జక్కు పద్మ రవీందర్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 8 :**

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్సవాలకు దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాపర్తి నరసయ్య, జెర్సీ డాక్టర్ రామకృష్ణ,డీసీ జక్కు రవీందర్, లయన్స్ కమిటీ జెర్సీ పిన్న శ్రీనివాస్ మామిడాల రవీందర్, సెక్రెటరీ సర్జరావు, క్యాషియర్ పప్పుల శ్రీనివాస్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ వొఝల మోహన్, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ కట్ట శ్రీహరి ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్, దేవాలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తనయుడు హరీశ్వర్, కాంగ్రెస్ మండల్ వైస్



ప్రెసిడెంట్ వేముల రాజు, కస్తూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**చురకలు విలేఖరి,జగిత్యాల మే 08 :** లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/-లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849081489: 732634404 9441947339 లకు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ప్రొఫెసర్‌పై మహిళా మోర్చా ఫిర్యాదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 08 :** ఫేస్ బుక్ సోషల్ మీడియా ద్వారా ఆపరేషన్ సింధూర్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు సుజాత సురేపల్లి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట మహిళా మోర్చా తరపున ఫిర్యాదు చేయడం జరిగింది.దేశద్రోహిలా పోస్టులు పెట్టడం బాధ్యత రహిత్యాత్యానికి సంకేతం పోస్ట్ పెట్టిన సూరపల్లి సుజాతని గారిని తక్షణమే తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ అడ్వైజర్ బోర్డు నుంచి తొలగించి ప్రొఫెసర్ విధులనుండి తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల్ అధ్యక్షులు దాసరి పూర్ణిమ జిల్లా కార్యదర్శి స్రవంతి జనగామ తేజశ్రీ ఇలెందుల సుజాత కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వ్యాపారవేత్త మనుమని పెళ్లి వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోలేటి నాగభూషణం మనుమని పెళ్లి వేడుకలు నిర్మల్ పట్టణంలో ఘనంగా జరిగాయి.



నిర్మల్ లో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షుడు కమాన్ పూర్ మండలం మాజీ ఎంపీపీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ రైస్ మిల్లర్స్ అధ్యక్షులు కోలేటి మారుతి సోదరుడైన కోలేటి వేణు కుమారుని వివాహంలో కోలేటి క్రాంతి&శ్రీజ వివాహంలో కమాన్ పూర్ సింగల్ విండో చైర్మన్, ప్రముఖ వైద్యులు పి విజయకుమార్, ఇరగంటి రామ్మోహన్ రావు, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కోలేటి రమేష్ (ముత్తారం)రంగు సత్యం,పోతుల కుమార్, లల్లు, తదితరులు ఆశీర్వదించడం జరిగింది.

# విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము**



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 8 :** విద్యార్థులు సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. గురువారం ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సమ్మర్ క్యాంప్ ను జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థులు వేసవి సెలవుల్లో ప్రభుత్వం ద్వారా ఎలాంటి అడ్మిషన్ ఫీజు లేకుండా సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నామని ఇట్టి సమ్మర్ క్యాంపులో విద్యార్థులు పై తరగతులు చదువుటకు కనీస అభ్యాసన సామర్థ్యాలు పెంపొందుటకు , నీతి కథలు, ఉన్నత చదువుల పట్ల అవగాహన, చిత్రలేఖనం ,క్రీడా నైపుణ్యాలు పెంపొందించుటకు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావులపల్లి శ్రీనివాస్ , ఎస్.సంజీవ్ ,అటుకుల స్వప్న, కాశెట్టి రమేష్ ,సిఆర్పిలు సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ సక్సెస్ పై న్యాయవాదుల భారీ ర్యాలీ




**చురకలు విలేకరి, కోరుట్ల, మే 8 :** కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ సైనికులు ఆపరేషన్ సింధూర్ నిర్వహించి ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిందని ఈ సక్సెస్ భారత్ సైనికులకు అంకితమని కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ అన్నారు. భారత సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల లోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. భారత్ - పాక్ మధ్య జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం చూపిస్తున్న శౌర్యానికి సంఘీభావం తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కోర్టు నుంచి జాతీయ రహదారి వెంబడి బైకులపై న్యాయవాదులు జాతీయ జెండాలు పట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ ప్రధాన కూడళ్ల వద్ద బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే క్రమంలో దేశ రక్షణకు ఇది కీలకమైన అడుగని పేర్కొన్నారు. ఆర్మీ వీరులు ధైర్య సాహసాలకు ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ నిలుస్తుందని మునుముందు భారత సైన్యం తీసుకునే చర్యలు ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్,జనరల్ సెక్రటరీ కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ సుతారి నవీన్ కుమార్,ఫసియోద్దీన్,లైబ్రరీ సెక్రెటరీ మర్రిపల్లి గంగాధర్,జూనియర్ ఎగ్జిక్యూటివ్ రాసభక్తుల రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు గంధ్ర ప్రవీణ్ కుమార్, తోకల రమేష్, ఆడెపు వినోద్,గాంధారి శ్రీనివాస్,జూనియర్ నాయవాదులు రాము, బద్రి సృజన్, లావుడ్యా రాకేష్, గణేష్,వివేక్,శ్రీనివాస్, అనిల్,రాజు, రాజేందర్,రమేష్, శివకుమార్ పాల్గొన్నారు.

# లక్ష్యంతో పయనిస్తే లక్ష్య సాధన మీ తోటే



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 8 :** విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే లక్ష్యసాధన మిమ్ములను వెతుక్కుంటూ వస్తుందని ట్రినిటీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాప కులు దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.పెద్దపల్లిలో గురువారం సాయంత్రం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల,బీటెక్ విద్యార్థులకు ఫేర్వెల్ డే బెలోరా 2క25 (వింగ్స్ సార్ రెడీ టు ఫ్లై ) మరియు కళాశాల వార్షికోత్సవం కార్యక్రమానికి కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి చైర్మన్ ,డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మరియు విభాగధిపతులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ట్రినిటీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు తమ యొక్క కళాశాల 2008లో స్థాపించిన వాటి నుండి ఎన్నో విజయాలు సాధిస్తూ తమ యొక్క కళాశాల నాకు అక్రిడేషన్ పొందడం జరిగిందని అంతేకాకుండా యూజీసీ మరియు జేఎన్టీయూ చే అటానమస్ హోదా పొందడం జరిగిందని తద్వారా మా ర్యూల ప్రాంతాలు ఉన్న విద్యార్థులందరికీ విలువలతో కూడిన విద్యను అందించడానికి ఇది దోహదపడుతుందని దీనిని ఈ ప్రాంత విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు గమనించి తమ యొక్క కళాశాలనే ఆదరించవలసిందిగా కోరారు,ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ఖాళీగా ఉండర ని ..దానికోసం ప్రశాంత్ రెడ్డి గారి కార్యాచరణలో మే చివరి వారంలో పొలు జాతీయ కంపెనీలతో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తామని అందులో తమ కళాశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థులకు వివిధ కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని , ప్రతి విద్యార్థి ఉద్యోగిగా మారేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అన్నారు దీనికోసం గత కొద్ది మాసాలుగా ఇంజనీరింగ్ కళాశాలలో ఫీల్డ్ ట్రిప్ ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాలు నిర్వహించి సాంకేతికపరంగా విద్యార్థులను ఎంతో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు దీనికి ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివే విధంగా కృషి చేయాలని నిరంతర తపనతో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు మరియు పరిశ్రమల్లో బీటెక్ చదువుతున్న విద్యార్థుల యొక్క పాత్ర మరియు అవకాశాలు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా బీటెక్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరియు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి .ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్,ఏవో సురేష్,రాజిరెడ్డి, చొప్పరి వంశీ,ఈఈఈ డాక్టర్ నటరాజ్, ఈసీఈ హెచ్ ఓ డి ప్రభాకర్, సి ఎస్ ఈ హెచ్ఓడి స్వాతి,H&S హెచ్ఓడి పద్మిని,ఎంబీఏహెచ్ ఓ డి డాక్టర్ ఆరిఫ్, తో పాటు పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.




# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు





**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట మే 08 :** ఎల్లారెడ్డి పేట మండలంలో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మనంగా నిర్వహించారు.ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ని పాత బస్టాండ్‌లో ఏఎంసి చెర్మేన్ షేక్ సాబేరా భేగం గౌస్ బాయి ఆధ్వర్యంలో మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డితో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ నిండు నూరేళ్ల మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని వారు ఆకాక్షించారు.ఆయన తెలంగాణ రాష్ట్రం కోసం ఎంపిగా తన వంతు కీలకమైన పాత్ర పోషించారని ఆయన సేవలు రాష్ట ప్రజలు అందుకోవాలని ముఖ్య మంత్రి కావాలని వాళ్ళ కోరారు.ఈ జన్మదిన వేడుకల్లో రేవంత్ రెడ్డి మిత్ర మండలి అద్యక్షులు గూడా విజయ్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి వంగగిరి రెడ్డి బండారు బాల్రెడ్డి డైరెక్టర్ లక్ష్మారెడ్డి శెట్టి పెల్లి బాలయ్య నాయకులు రోడ్డ రాంచందర్రం .సోనవేని రాజయ్య బండ లింగంపల్లి దేవయ్య.రఫిక్, సాయి ప్రేమ్ మిరియా కార్ రాజేష్ సోషల్ మీడియాప్రతినిది ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.వెంకటాపూర్ లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగుల చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి పొన్నాల మల్లారెడ్డి మాజీ సర్పంచ్ దేవయ్య బాలయ్య మాజీ ఉపసర్పంచ్ పంతంకి ఎల్లయ్య కంకణాల శ్రీను సిరిసిల్ల కృష్ణ స్వామి గౌడ్ వికృతి స్వామి గౌడ్ తాళ్లపల్లి ఎల్లయ్య గౌడ్ గంభీరావుపేట ప్రశాంత్ గౌడ్ పట్టణం ప్రధాన కార్యదర్శి సిరిసిల్ల గ్రామస్తులు పాల్గొన్నారు ఎల్లారెడ్డి పెట్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గౌరవనీయులు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారి 58 జన్మదినం సందర్భంగా జన్మదిన వేడుకలుఝ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది.

# ల్యాండ్ మ్యాన్స్ పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు మృతి..



**చురకలు విలేఖరి,వరంగల్,మే 8 :** చత్తిస్ ఘడ్ తెలంగాణ సరిహద్దులో మావోయిస్టల కోసం భద్రత దళాలు చేపట్టిన కుంబింగ్ ఆపరేషన్లో భాగంగా గాలింపు చర్యల్లో మావోయిస్తులు అమరచినా మందు పాతర లో పోలీసులు మృతి చెందినట్లు తెల్సింది.మృతుల్లో సందీప్, పవన్ కళ్యాణ్ ఇద్దరు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి చెందగా,రణధీర్ ఆర్ఎస్ ఐ మృతి చెందినట్లు ధ్రువీకరించిన గ్రేహౌండ్స్ బలగాలు..మృతి చెందిన ముగ్గురు పోలీసుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించిన పోలీస్ ఉన్నతాధికారులు.ఏంజీఎం మార్చురికి చేరుకున్న పోలీసుల మృతదేహాలు.

